01ATP15_01ATP15.qxd 15-12-2022 PM 10:54 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 16 డిసెంబర్ 2022 పేజీలు : 04


# ఆయన చెప్పిందే వేదం..!

- మాటల బూటకం..నమ్మించే నాటకం..!
- పదేళ్లుగా చక్రం తిప్పుతున్న ప్రత్యేక పోలీసు

తాడిపత్రి, డిసెంబరు 15, ప్రభాతవార్త:

**సమాజంలో శాంతిభద్రతలు గాడి తప్పకుండా చూసే పోలీసు వ్యవస్థ మరింత పటిష్ఠంగా పనిచేయడానికి, వారి మీద కూడా నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సరైన సమాచారం పోలీసు ఉన్నతాధికారులకు చేరవేయడానికి ఏర్పాటైందే ప్రత్యేక పోలీసు విభాగం(స్పెషల్ బ్రాంచి). అయితే ఇందులోనూ కొందరు చీడపురుగుల్లా మారి మొత్తం పోలీసు వ్యవస్థకే మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తుండటం తాడిపత్రి సబ్ డివిజన్‌లో చర్చనీయాంశంగా మారింది. తన మాటల బూటకంతో ఉన్నతాధికారులను నమ్మించే నాటకమాడుతూ పదేళ్లుగా చక్రం తిప్పుతున్న ఓ ప్రత్యేక పోలీసు వ్యవహారశైలిపై 'ప్రభాతవార్త' ప్రత్యేక కథనం.**

ః తాడిపత్రి సబ్ డివిజన్ పరిధి అంటేనే పోలీసులు నిత్యం సమస్యలతో సతమతమవుతుంటారు. ఇక్కడి శాంతి భద్రతల సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి ఇక్కడి పోలీసు వ్యవస్థను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సిన ఓ ప్రత్యేక పోలీసు తన పబ్బం గడుపుకోవడానికే పూర్తి సమయం కేటాయిస్తుండటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. ఆయన నిర్వాకాలకు పోలీసు సిబ్బందితో పాటు కొందరు అధికారులు కూడా బేంబేలెత్తి పోతున్నారు. సిబ్బంది భయపడేది అతను ఉన్నతాధికారులకు ఇచ్చే పక్కా సమాచారానికి కాదు తమపై అతను సాగిస్తున్న పెత్తనానికి జడిసి మాత్రమే. ఆతను సాగిస్తున్న అక్రమాలకు నిదర్శనాలు కొన్ని..!

!!కర్నూలు జిల్లా ఆలూరు సమీపంలో సాగుతున్న పేకాటకు తాడిపత్రి ప్రాంతం నుంచి వెళ్లే జూదరులు తాను బాడుగకు తిప్పుతున్న వాహనాన్నే వాడాలనేది అతని హుకుం. రెట్టింపు బాడుగ తాము భరించలేమని పేకాటరాయుళ్లు మరో వాహనాన్ని ఏర్పాటు చేసుకొని ఆలూరుకు వెళుతుండగా అప్పటి వరకు ఉన్నతాధికారులకు తెలియకుండా దాచిన సమాచారాన్ని సబ్ డివిజన్ పరిధిలోని ఓ అధికారికి ఇచ్చాడు. దీంతో వారిని టోల్‌గేట్ వద్ద పట్టుకునేలా చేసి తాను తలుచుకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో చూడండని పేకాటరాయుళ్లకు రుచి చూపించాడనే వాదనలు వినపిస్తున్నాయి.

!!తన పరిధిలోని పోలీసు స్టేషన్ వద్దే ఎక్కువగా మకాం వేసి ప్రయివేటు పంచాయతీలు చేస్తూ ఆ పోలీసు స్టేషన్ అధికారులకు, సిబ్బందికి పెద్ద తలనొప్పిగా మారాడు. తనకు ఎవరైనా కానిస్టేబుల్స్ ఎదురు చెబితే వారిమీద ఉన్నవి లేనివి ఫిర్యాదులు చేస్తూ వారిని తన చెప్పుచేతల్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తనను గౌరవించని నాయకులున్న గ్రామాల్లో పరిస్థితులు సక్రమంగా ఉన్నప్పటికీ అక్కడ శాంతిభద్ర తల సమస్యలు ప్రమాదకరంగా ఉన్నాయని పోలీసు సిబ్బందిపై ఒత్తిడి తేవడం, నాయకులను హడలెత్తించడం అతనికి పరిపాటిగా మారిందని మిగతా 3 లో

# ఏపి దృష్టి అంతా హిందూపురం సీటు పైనే

- చిల్లరచేష్టలు చేస్తే సస్పెండ్ చేస్తానని మంత్రి వార్నింగ్
- వైసిపి సమీక్షలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- ఒకే వేదికపై చేరిన గ్రూపునాయకులు



సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

హిందూపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు అంటే ప్రధానంగా అందరి దృష్టి హిందూపురం అసెంబ్లీ సీటుపైనే వుంటుందని రాబోయే ఎన్నికల్లో ఈ సీటుతో పాటు అనంతపురం జిల్లాలోని ఉరవకొండను కూడా వైసిపి గెలుచుకోవాలని ఆ పార్టీ రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం సమీక్షా సమావేశం గురువారం మధ్యాహ్నం స్థానిక జెవిఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ అధ్యక్షతన పార్టీ ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ నేతృత్వంలో జరిగిన సమావేశానికి మంత్రి హాజరయ్యారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం వైసిపి గెలుచుకుందని గుర్తు చేశారు. కుప్పంను గెలిచినందున హిందూపురం గెలవడానికి సమస్య ఏమిటని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా సమన్వయంతో పనిచేసి ఈ స్థానాన్ని గెలుచుకోవాలని ఆకాంక్షించారు. ఇక్కడ పార్టీలో గ్రూపునాయకులంతా ఒకే వేదికపైకి రావడం సంతోషంగా వుందని రాబోయే రోజుల్లో ఇదే తరహా పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ నాపై నమ్మకం వుంచి అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలు అప్పగించారని వచ్చే ఎన్నికల్లో అన్ని మిగతా 3 లో



క్రేన్ సాయంతో మంత్రికి గజమాలను వేస్తున్న దృశ్యం

# ప్రభుత్వ నిర్లక్ష విధానాలతో జీవించే హక్కులను కోల్పోతున్న ప్రజలు

- పన్నుల భారాన్ని మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్న పాలకులు
- విలేఖరుల సమావేశంలో పెరుమాళ్ల జీవానందరెడ్డి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న పెరుమాళ్ళ.

పామిడి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్షవిధానాల కారణంగా ప్రజలు జీవించే హక్కులను కోల్పోతున్నారని తెలుగుదేశంపార్టీ సీనీయర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. నియంతలా వ్యవహరిస్తున్న జగన్మోహన్‌రెడిడ పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందని పథకాల పేరుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్థంగా మార్చివేశారని ఈనేపద్యంలో గ్రామపంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటి పన్ను, గ్రంథాలయ పన్ను, క్రీడల పన్ను అంటూ లేనివాటికి సైతం నాలుగురెట్లు పెంచుతూ వెంటనే చెల్లించాలని ప్రజలకు డిమాండ్ నోటీసులను అందజేస్తుండటం ధుర్మార్ఘం అని గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టిడిపి సీనీయర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టువ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి మండిపడ్డారు. గ్రామాల్లో అసలు గ్రంథాలయాలు, క్రీడా మైధానాలు లేకపోవయినప్పటికీ వాటిపై పన్ను విధిస్తూనే ఇంటిపన్నులు నాలుగు రెట్లు పెంచి వెంటనే చెల్లించాలని డిమాండ్ నోటీసులను అందిస్తుండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజల్, వంటగ్యాస్ ధరలను నియంత్రించలేని ప్రభుత్వం పన్నుల భారాన్ని మోపుతూ ప్రజల నడ్డి విరుస్తోందని ఆరోపించారు. నిరుపేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్న వైసీపీ ప్రభుత్వం రూ.కోట్లను దండుకుంటుందని విమర్శించారు. చంద్రబాబునాయుడు పాలనలో ఇంటి నిర్మాణాలు 90 శాతం పూర్తికాగా మిగిలిన 10 శాతం ఇళ్ళను పూర్తి చేయలేని వైసీపీ ప్రభుత్వానికి ప్రజల నుండి ఇంటి పన్ను వసూలు చేసే హక్కుల లేదన్నారు. అధికార వైసీపీ జిమ్మికులు ఎంతోకాలం సాగవని ప్రజలు చంద్రబాబునాయుడు పక్షాన ఉన్నారని భవిష్యత్తు టిడిపిదేనని అన్నారు. గ్రామపంచాయతీల్లో నాలుగురెట్లు పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పెరుమాళ్ళ జీవానందరెడ్డి హెచ్చరించారు.

# సమగ్రశిక్ష ఖాళీ పోస్టుల భర్తీలో నిర్లక్ష్యం...!

అనంతలో పది రోజుల క్రితమే ఇంటార్వ్యూలు పూర్తి
కొత్త జిల్లాలో అధికారుల తప్పిదాల వలన రెండు సార్లు నోటిఫికేషన్లు
సోమవారమే దరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు
రేపటితో ముగియనున్న టీచర్ల బదిలీల దరఖాస్తు గడువు
గందరగోళానికి గురవుతున్న అభ్యర్థులు



ఈనెల 6న అనంతపురం సమగ్రశిక్షలో ఇంటార్వ్యూలో నిర్వహిస్తున్న అధికారులు



శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, కొత్త చెరువు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అధికారుల నిర్లక్ష్యం వలన సమగ్రశిక్షలోని ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియ రోజు రోజుకు ఆలస్యం అవుతోంది. అనంత జిల్లాలో ఇంటర్వ్యూలు ముగిసి పది రోజులైనా ఎంపిక జాబితా విడుదల కాకపోవడం, శ్రీ సత్యసాయి జిల్లాలో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసి నాలుగు రోజులైనా ఆ ప్రక్రియ ముందుకు కదలకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. దీంతో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు టీచర్ల బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలో వద్దోనని తెలియక గందరగోళానికి గురవుతున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో ఇటీవల ఖాళీ అయిన మూడు సెక్టోరియల్, 11 అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులకు ఉమ్మడి జిల్లా డిపిసి,ఏపిసి గత నెల 1న ఉమ్మడి జిల్లా నోటిఫికేషన్‌ను విడుదల చేయగా...శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో ఆ ఉమ్మడి జిల్లా నోటిఫికేషన్‌ని రద్దు చేయించింది. తిరిగి ఆ మరుసటి రోజు అనంతపురం జిల్లాలో నాలుగు పోస్టులకు, 5న శ్రీ సత్యసాయి జిల్లాలో తొమ్మిది పోస్టులకు విద్యాశాఖ-సమగ్రశిక్ష అధికారులు వేర్వేరుగా నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.

**పదిరోజులక్రితమే ఇంటార్వ్యూలు పూర్తి ః** అనంతపురం జిల్లాలో నాలుగు ఖాళీ పోస్టులకు 73 దరఖాస్తులు రావడంతో అర్హత ఉన్న 14 మందిని మాత్రమే ఇంటార్వ్యూలకు ఎంపిక చేసి ఈనెల 6న జెసి, డీఈవో, ఏపిసి, డైట్ ప్రిన్సిపాల్ కలిసి ఇంటార్వ్యూలు నిర్వహించారు. ఆ ఇంటార్వ్యూలు ముగిసి నేటికి పది రోజులు అవుతోంది. కానీ ఇంత వరకు ఎంపిక జాబితా విడుదల కాకపోవడం గమనార్హం.

**శ్రీ సత్యసాయి జిల్లాలో ముందుకు కదలని ప్రక్రియ ః** శ్రీ సత్యసాయి జిల్లాలో గత నెల 5న తొమ్మిది పోస్టులకు నోటిఫికేషన్ మిగతా 3 లో

# పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం

- అమరజీవికి పుష్పాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం గాంధేయ మార్గంలో ఆవరణ నిరాహార దీక్ష చేపట్టిప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్‌లు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రంలోనే తెలుగు జాతి అభివృద్ధి సాధ్యమని నమ్మి అందుకోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయులు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన ఆత్మార్పణం కారణంగా ఆంధ్రరాష్ట్రంతోపాటు అనేక భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి ఖుష్బూ కొఠారి, బిసి కార్పోరేషన్ ఈడి నాగముని, బిసి సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ నాగరత్నమ్మ, హాస్టల్ వార్డెన్ ప్రెసిడెంట్ మారుతి ప్రసాద్, ఇతర సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి లక్ష్యం నెరవేర్చే దిశగా పనిచేయండి

- నేతలకు కార్యకర్తలకు దిశ నిర్దేశం.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న విద్యుత్, అటవీ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మడకశిర టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యకర్తలకు నేతలకు దిశ నిర్దేశం చేశారు. గురువారం మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో మడకశిర నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సత్యసాయి జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ అధ్యక్షతన జరిగిన సామావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలను 2024లో జరిగే ఎన్నికల్లో అభ్యర్థులు విజయం సాధజంచాలని పేర్కొన్నారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి కూడా అమలు చేయని సంక్షేమ పథకాలు 98.4 శాతం అమలు చేసి అన్ని రాష్ట్రాలకు మార్గ దర్శకంగా నిల్చారన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ లోటుపాట్లు ఉంటాయని వాటిని ప్రత్యేకంగా చూపించి పార్టీని దెబ్బతీయడానికి ప్రయత్నించరాదని స్తుతి మెత్తగా హెచ్చరించారు. తమ ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి, సంక్షేమం గ్రామాల్లో ప్రజలకు చేరువ కావడం మూలంగా గడపగడపకు కార్యక్రమంలో వైసీపీ ప్రజా ప్రతినిధులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఎవరైనా నేతలు కార్యకర్తలు రాష్ట్ర నాయకత్వాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ కోసం కృషి చేయాలే తప్పా స్థానిక ప్రజా ప్రతినిధులను దృష్టిలో పెట్టుకుని బురద చల్లడం ద్వారా అది మన మీద పడుతుందని పేర్కొన్నారు.మాజీ మంత్రి శంకర్ నారాయణ మాట్లాడుతూ.. మిగతా 3 లో



సభకు హాజరైన వైకాపా కార్యకర్తలు

# హావళిగిలో కిరాణి వ్యాపారి ఇంట్లో భారీ చోరి..!

-49 తులాల బంగారం, రూ.2 లక్షల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు?
-ఇంటి యజమానులు తిరుపతికి వెళ్లి వచ్చి చోరి జరిగినట్లు గుర్తింపు
-చోరీ జరిగిన ఇంటిని సందర్శించిన గుంతకల్లు డీఎస్పీ నరసింగప్ప





చోరీ జరిగిన దృశ్యాలు

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలో కిరాణి వ్యాపారి అప్పయ్యశెట్టి ఇంట్లో భారీ చోరి జరిగింది. తాళాలు బద్దలు కొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు బీరువా తాళాలు తెరిచి అందులోని దాదాపు 24 లక్షల రూపాయలు విలువచేసే 49 తులాల బంగారు ఆభరణాలు, 2 లక్షల నగదును మిగతా 3 లో

# జగనన్న ముద్దు.. ఎమ్మెల్యే వద్దు..

- మంత్రి సమక్షంలో అసమ్మతి నేతల గళం



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎదుట అసమ్మతి నేతల గళం

మడకశిర టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మడకశిర సమీక్ష సమావేశానికి విచ్చేస్తుండగా మార్గ మధ్యంలో కల్లుమరి గ్రామ సమీపంలో జాతీయ రహదారి వద్ద అసమ్మతి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రసంగించడానికి వచ్చిన సందర్భంగా పలువురు కార్యకర్తలు మిగతా 3 లో

# ఓటర్ల సవరణ వెరిఫికేషన్‌ను ఈ నెల 20వ తేదిలోపు పూర్తి చేస్తాం



వీడియో కన్ఫారెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ప్రత్యేక ఓటర్ల సవరణ 2023 ఓటర్ల సవరణ, క్లైములపై అభ్యంతరాలు తదితర వేరిఫికేషన్ ప్రక్రియలను ఈ నెల 20వ తేది నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ వివరించారు. ప్రత్యేక ఓటర్ల సవరణ మరియు ఎంఎల్‌సి పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎలక్ట్రోరల్స్ పై విజయవాడ నుండి చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి ముఖేష్‌కుమార్ మీనా గురువారం నిర్వహించిన వీడియో కన్ఫరెన్స్ నందు శ్రీ సత్యసాయి జిల్లా నుండి కలెక్టర్ బసంత్‌కుమార్, పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్, ఇన్‌చార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం సకాలంలో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పరిశీలన పూర్తి చేస్తామన్నారు. ఎస్ఎస్ఆర్ పెండెన్సీ 10,503 ఉండగా, అందులో 4,699 వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం ఈ నెల 20వ తేది నాటికి మిగతావి కూడా పూర్తి చేస్తామన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో కొత్త ఓటర్లను 6,276 గుర్తించడం జరిగిందని, అందులో 31 మంత్రి ట్రాన్స్ జెండర్‌లను గుర్తించామన్నారు. అలాగే ఫోటో సిమ్లరీ ఎంట్రీ 34,834 ఉన్నాయని, నిర్దేశిత సమయంలోగా క్షేత్రస్థాయిలో వెరిఫకేషన్ పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో నిరుద్యోగుల క్లైమ్‌లు 6,606 పెండింగ్‌లో ఉందని, ఉపాధ్యాయులకు సంబంధించి 1,258 ఉందని, అనర్హత ఉన్న ఓటర్ల జాబితాను పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. విసి అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ఎపిక్ ఆధార్ అథెంటికేషన్ గరుడ యాప్‌లో అనుసంధానం పురోగతిపై చర్యలు తీసుకోవాలని ఈఆర్‌ఓలను ఆదేశించారు. డూప్లికేట్ నమోదైన ఎంట్రీలను విద్యార్హతలు, ఈసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా లేనివాటిని తదితర అంశాల వివరాలు జిల్లా ఎన్నికల అధికారులకు అందించిన ఫిర్యాదుల మేరకు సత్వరమే చెక్‌లిస్టు తయారు చేసి సంబంధిత ఎఇఆర్‌ఓ కార్యాలయాలకు శుక్రవారం ఉదయం లోపు చేరాలని క్షేత్రస్థాయి నివేదికలను బట్టి పట్టభద్రులకు సంబంధించి జిఅల్ల అధికారులతో ఒక కమిటీ మరియు ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎంఎల్‌సి కొరకు డిఇఓ, ఎంఇఓలతో కమిటీ ఏర్పాటు చేసి కొత్తగా ఓటర్ నమోదుకు అందించిన జాబితా వెరిఫికేషన్ కమిటీ ముందు ఉంచి కమిటీ నిర్ణయం మేరకు తొలగించడం లేదా మార్పులు, చేర్పులు, చేయాలన్నారు. వివిధ మార్గాల ద్వాఅర జిల్లా ఎన్నికల అధికారులకు అందించిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్స్‌పై అభ్యంతరాలు అందించిన వాటిపై ఈ నెల 17వ తేదికల్లా నివేదికలు సిఇఓ ఎపి కార్యాలయంకు చేరాల్సి ఉంటుందన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా వ్యక్తుల పేర్లు ఓటర్ల జాబితాలో చేర్చుటకు ప్రతిపాదిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఓలు తిప్పేంద్రనాయక్, రాఘవేంద్ర, కలెక్టరేట్ సూరింటెండెంట్ గోపాలకృష్ణ, అహుడా అధికారి చిన్నయ్య, తహాశీల్దార్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇదేంఖర్మ మనర్రాష్టానికి కార్యక్రమాన్ని నిర్వహించిన టిడిపి నాయకులు

కదిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త : మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గురువారం టిడిపి నాయకులు పట్నందిల్‌దార్ ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతి నిధి రాజశేఖర్‌బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్‌లు మాట్లా డుతూ కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. స్లమ్ ఏరియాగా పిలువబడే 11వ వార్డులో అధిక శాతం నిరుపేద కుటుంబాల వారు జీవి స్తున్నారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కాని, అధికారులుగాని ఈ వార్డు లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని వారు విమర్శించారు. డ్రైనేజి కాలువలు శిథిలా వస్తకు చేరుకుని మురుగునీరంతా రోడ్లపైకి పోవడాన్ని పట్టించుకో కపోవ డాన్ని చూస్తే వారికి ఏమాత్రం అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందో ప్రజ లు గమనిం చాలన్నారు. వైసిపి పరిపాలనలో పేద, మ ధ్య తం^గతి కుటుంబాల వారి స్థలాలను కబ్జాచేయడం తప్ప అభివృద్ధి సంక్షేమాన్ని వారు పూర్తిగా విస్మరించి నిరుపేదల ఉసురు పోసుకుం టున్నారన్నారు. టిడిపి రాష్ట్ర మహిళా నాయ కురాలు పర్వీన్ భాను, కౌన్సిలర్ అల్ఫాముస్తఫా, రమణ మ్మలు మాట్లాడుతూ తెలుగు దేశం హయాంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న సమయంలో చేసిన అభివృద్దే నేటి వరకూ కళ్లకు కనపడుతోందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కడితే చంద్రబాబు పాలనలో ప్రజలు సుభిక్షంగా సురక్షితంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డిబాష, యూనస్‌ఖాన్, రామచంద్ర, షాకీర్, విశ్వనాథ్, ఖతాబ్‌ఖాన్, సులేమాన్, రత్నమ్మ, శాంతమ్మలు పాల్గొన్నారు.


ఇదేంఖర్మ మనర్రాష్టానికి కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

కదిరి టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ప్రత్యేక తెలు గురాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాముల వర్ధంతి సంద ర్భంగా గురువారం మాజీ ఎమ్మె ల్యే అత్తార్ చాంద్‌బాష ఘననివా ళులు అర్పించారు. ఈ సందర్భ ంగా అత్తార్ చాంద్‌బాష మాట్లా డుతూ పొట్టి శ్రీరాముల త్యాగఫ లితమే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రం గా అవతరించిందన్నారు. తన ప్రాణాలను ఫణంగా పెట్టి ఇంతటి విజయాన్ని ఆంధ్ర ప్రజలకు సాధించిపెట్టిన ఆయన అమరజీవిగా ప్రజల్లో మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడన్నారు.


పొట్టి శ్రీరాములకు నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

కదిరి టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అవతరణకు కంకణం కట్టుకుని ప్రత్యేక రాష్ట్రంగా సాధించి పెట్టిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సంద ర్భంగా గురువారం టిడిపి నాయ కులు ఆయన వి గ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడి పి రాష్ట్ర మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, శారద, రమణమ్మలు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవ తరణ కోసం 40 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి నిద్రాహారాలు సైతం లెక్కచేయక ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చి పెట్టిన ఆయనకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నామన్నారు. ఆయన చేసిన త్యాగాల కృషి ఫలితమే నేడు ఆంధ్రప్రజలకు దేశవ్యాప్తంగా కీర్తిప్ర తిష్టలు పెరిగాయన్నారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు రాజశేఖర్ బాబు, డైమండ్ ఇర్ఫాన్; మోపూ రిశెట్టి చంద్రశేఖర్; శేషు, విశ్వనాథ్, సులేమాన్, ఖతాబ్ తదితరులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములకు నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

## ఈ నెల 17న మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ఈ నెల 17(శనివారం)న మద్యం తరలిస్తూ పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలు వేలం వేయనున్నట్లు ఎస్సై గోపి గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెనుగొండ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో వేలయం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఆసక్తి ఉన్న వారు దరావత్తు రుసుం రూ 2 వేలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని ఈ సందర్భంగా ఎస్సై వెల్లడించారు.

## నేడు మదగజ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్న అయ్యప్ప

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై కొలువుదీరిన శ్రీధర్మశాస్త అయ్యప్ప నేడు(శుక్రవారం) మధగజ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ నిరా ్మణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. అయ్యప్ప స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేటి నుండి 24 వరకూ పలు వాహనాలపై వడ్డివారిపల్లి, మండల కేంద్రంలోని ప్రజలకు దర్శమిస్తారన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో రూ 3లక్షల నష్టం

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బిసి కాలనీలో ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడు గుఫూర్ మాష్టర్ ఇంటిల్లో గురువారం షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి రూ 3లక్షల వరకూ నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఫ్రిజ్ ద్వారా మంటలు చెలరేగి ఇంటిలో మంటల వ్యాపించాయన్నారు. నిత్యావసర సరుకులతో పాటు బీరువాలో తన భార్య వైద్యం కోసం దాచి ఉన్న రూ 1.5 లక్షలు డబ్బులు దగ్ధం అయిపోయాన్నారు. ఇంటిలో ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. చుట్టు పక్కల ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక యంత్రం ద్వారా మంటలను అదుపులోకి తీసుకురావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

కదిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త : కదిరి పట్టణంలోని టైటానిక్ ఫంక్షన్ హాల్‌కు వెళ్ళే రహదారి రహమత్ మసీదు వద్దనున్న గొందిలో ఉరివేసుకుని యువకుడు మృతి చెందినట్లు కదిరి పట్టణ పోలీసులు తెలిపారు. గత 4 రోజుల క్రితం సదరు యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. జనసంచారం అసలు లేని ఆ గొందిలో మృతుడు ఈ ఆఘాయి త్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. కుళ్లిన వాసన రావడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉరివేసుకున్న యువకుని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్‌హెచ్‌ఓ నరసింహులు తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ మహేశ్వర్‌రెడ్డి అయ్యప్ప భక్తులకు బిక్ష ఏర్పాటు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై కొలువైన కలియుగ దైవం అయ్యప్పస్వామి ఆలయం లో అయ్యప్ప మాలలు ధరించిన భక్తులకు గురువారం ఫీల్డ్ అసిస్టెంట్ మహేశ్వర్‌రెడ్డి బిక్ష(అన్నదానం) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ తన పుట్టినరోజు సందర్భంగా 260 మంది అయ్యప్ప భక్తులకు భోజన వసతి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షదారులు మహేశ్వర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి స్వామి వారి కరుణా కటాక్షములు ఎళ్లవేళలా ఉంటాయని వారు ఆశీర్వదించారు.

## 17న వాహనాల వేలం

అమడగూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అక్రమ మద్యం, నాటుసారా తరలిస్తూ పట్టుబడిన 39 మోటర్‌సైకిళ్లు, ఒక కారుకు సంబంధించి ఈ నెల 17వతేదీ శనివారం ఉదయం 10 గంటలకు అమడగూరు పోలీ సుస్టే షన్‌లో వేలం నిర్వహించనున్నట్లు ఎస్ఐ వెంకట నారా యణ తెలిపారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పెనుకొండ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేలం నిర్వహి ంచడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు 2 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.


ఎస్ఐ వెంకట నారాయణ

## మృతుని కుటుంబానికి తక్షణ సాయం పంపిణీ

నార్పల రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చింతవనం కొట్టాల కాలనీలో గురువారం పఠాన్ షెక్షా వలి అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. ఆయ నకు ఇద్దరు కుమార్తెలు ఆలియా, సహబియా వున్నారు. వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం కింద 10 వేల రూపాయలను మృ తుని భార్య హసీనాకు నార్పల మేజర్ పంచా యతీ ఉపసర్పంచు గవ్వల శ్రీరాములు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మన్నిల శివయ్య, జానగాని శంక ర, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణజ్యోతి, వాలంటీర్లు పాల్గొన్నారు.


సాయం అందచేస్తున్న దృశ్యం

## రోడ్డు నిర్మాణంకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

### -25 సంవత్సరాల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే
### - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

నల్లచెరువు,

డిసెంబర్ 15, ప్రభాతవార్త:

25 సంవత్సరాలుగా పరిష్కారం కాని రోడ్డు సమస్యను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించా రు. మండల పరిధిలోని బంద్రేపల్లి నుండి చెర్లోపల్లి రిజర్వాయర్ వరకు 1.65 మీటర్ల మేర రూ. 1.40కోట్ల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణ పను లకై భూమి నిర్వహించి ఎంపిపి రమణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభిచారు. గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు లేక చాలా అవ స్థలు పడ్డామని, సమస్యను పరిష్కరించిన కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారె డ్డికి రుణప డి ఉంటామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి లక్ష్మీపతియాదవ్, సింగిల్ విండో ప్రెసిడెంట్ జయచంద్రారెడ్డి, సర్పంచ్ రమణారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే చొరవతో రోడ్డు భూమి పూజ చేస్తున్న మండల ఎంపిపి రమణారెడ్డి

## ఎమ్మెల్యేను కలిసిన ఎన్‌హెచ్ఏఐ డిప్యూటి మేనేజర్

నల్లచెరువు,

డిసెంబర్ 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నడిమిపల్లి గ్రామానికి చెందిన నాగబయారెడ్డి కుమారుడు సనత్‌కుమార్‌రెడ్డి, ఎన్ హెచ్ఏఐలో డిప్యూటి మేనేజర్‌గా ఎంపిక కావడంతో కదిరి ఎమ్మెల్యే కా ర్యాలయంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరి గింది. సనత్‌కుమార్ యూపి ఎస్‌సి ఆల్ ఇండియా ఇంజనీరింగ్ సీర్వసెస్ ఎగ్జామినేషన్ 2021లో సివిల్ ఇంజనీ రింగ్ విభాగంలో సెలెక్ట్ అయినందుకు ఎమ్మెల్యే అభినందించారు. సనత్‌కు మార్ ఎన్ఐటికే సూరత్కల్‌లో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసి ఐఐటి హై దరాబాద్‌లో ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి రమణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, టెంపుల్ డైరెక్టర్ రవీంద్రారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, టెంపుల్ డైరెక్టర్, జయరామి రెడ్డి, వీరారెడ్డిలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను మార్యాదపూర్వకంగా కలిసిన సనత్‌కుమార్‌రెడ్డి

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

గాండ్లపెంట,

డిసెంబర్ 15, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గ్రంధాల యంలో అమరజీవి పొట్టి శ్రీరాము లు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రాపటానికి గ్రంధాలయ అధికారిని ఎస్ ఫరియాబాను ఆధ్వ ర్యంలో గురువారం గురువా రం స్థానిక ఆద ర్శ ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత పూలమాలలు వేసి ఘనని వా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి అమర జీవి అయిన మహాపురు షుడు,మహాత్మ గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజ నోద్దరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు.


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివా ళు లర్పిస్తున్న విద్యార్థులు, గ్రంధాలయ అధికారిణీ

## జల జీవన్ మిషన్ పథకంపై అవగాహన

నంబులపూలకుంట,

డిసెంబర్ 15, ప్రభాతవార్త:

జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఈటెరాము, ఎంపిడిఓ ఆదినారా యణల ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు, ఎంపిటీసిలకు, పంచాయతీ కార్య దర్శు లకు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్‌లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి జల జీవన్ పథకంలోని పలు అంశాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి కేశవరెడ్డి, స్థానిక సర్పంచ్ అంజనమ్మ, ఎంపిటి సిలు కొత్త రంగారెడ్డి, తిమ్మా రెడ్డి, సర్పంచ్‌లు నాగ మునీశ్వరనాయుడు, విష్ణుమూర్తి, వెంకటేష్, నాయకు లు షామీర్ భాషా, తిరుమల నాయుడు, గోవిందు నాయ క్, వెంకటరామిరెడ్డి, ఈశ్వర్‌నాయక్, ఈఓ ఆర్‌డి మనోహర్, అర్‌డబ్ల్యు ఎస్ జేఈ జయమ్మ, జల మిషన్ పథకం అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

### - బీజేపి నాయకులు వజ్ర భాస్కర్‌రెడ్డి

నంబులపూలకుంట,

డిసెంబర్ 15, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పెండబల్లి, హరిజనవాడలో గురువారం భారతీ య జనతాపార్టీ ఎన్‌పికుంట మండల అధ్యక్షులు రామ్మోహన్ అధ్వర్యంలో బిజేపి నాయకులు వజ్రభాస్కర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోదీ ప్రజ లకు అంది స్తున్న పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిం ది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక వసుతల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని, రకరాకల పథకాల క్రింద రహదారుల అభివృద్ధికి రూ. లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని గత రెండు సంవత్సరాల నుండి కరోనా విపత్కర సమయంలో రెండు కోటాలు బియ్యాన్ని అందించిన ఘనత నరేంద్ర మోదీకే దక్కుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అశోక్, నరసింహ రెడ్డి, వెంకటనర్సు, చలపతి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వజ్ర

## వైద్యశిబిరానికి విశేష స్పందన

అమడగూరు,

డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాలనీలో వైద్య సిబ్బంది గురువారం వైద్యశిబి రాన్ని ఏర్పాటుచేశారు. కాలనీలో వైరల్ ఫీవర్ తదితర గోరాలు వ్యాప్తి చెందుతుండడంతో జిల్లా ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేశామని వైద్యాధి కారి అపర్ణ తెలిపారు. వైద్యసిబ్బంది 55 మందికి రక్తపరీ క్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. 55 మందిలో ఒకరికి జ్వరం వుందని తేలడంతో 108 ద్వారా కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కాలనీలో వైద్య సిబ్బందితో పాటు ఇంటింటికి వైద్యసిబ్బంది వెళ్లి ఆరోగ్యం గురించి తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్య క్రమంలో సిహెచ్ఓ ఫక్రుద్దిన్, సూపర్‌వైజర్లు మేరీ, ఇర్ఫాన్‌బాష, ఎఎన్ఎం రోజి, ఆశావర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.


వైద్యశిబిరానికి హాజరైన గ్రామస్తులు

## స్క్వాడ్ పేరుతో రూ.50 వేలు దోపిడీ..!

యాడికి, ప్రభాతవార్తః తమ వెనుక ప్రత్యేక స్క్వాడ్ వస్తోందంటూ ఓ వ్యక్తిని ఆపి అతని వద్దనున్న రూ. 50 వేలు దోచుకెల్లిన సంఘటన మండల పరిధిలోని పచ్చారుమేకలపల్లి రోడ్డులో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు..యాడికి మండలం తూట్రాళపల్లికి చెందిన పక్కీరప్ప మంగళవారం పచ్చారుమేకపల్లి రోడ్డులోని తోటలో వాల్వు తిప్పడానికి వెళ్లాడు. బ్యాంకులో రుణం చెల్లించడానికి తన వద్ద ఉంచుకున్న రూ. 50 వేల విషయం తెలుసుకున్న గుర్తు తెలియని దుండగులు సిసీ ఫక్కీలో దోచుకున్నారు. హెల్మెట్ పెట్టుకొని ద్విచక్రవాహనంలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు మా వెనుక స్క్వాడ్ వస్తోంది, నీ దగ్గర ఉన్న సొమ్ము త్వరగా ఇచ్చేయ్ అంటూ లాక్కొని అక్కడి నుంచి ఉడాయించారు. నెమ్మదిగా తేరు కున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. వెంటనే ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో సంఘటన స్థలాన్ని, ఆ దారికి సమీపంలో ఉన్న సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించినా ప్రయోజనం లేకుండా పోయింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా దుండగుల ఆచూకీ లభించలేదు.

## పన్నులు సకాలంలో చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడండి - మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా

తాడిపత్రిఅర్బన్,

డిసెంబర్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి తాడిప త్రి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని మున్సి పల్ కమీషనర్ జబ్బార్‌మియా పేర్కొ న్నారు. తాడిపత్రి పురపా లక సంఘానికి 2022-23 ఆర్థిక సంవత ్సరానికి గాను ఆస్తిపన్నులు, కొళాయి పన్నులు బకాయిపడ్డ మొత్తాలను వంద శాతం వసూలు చేయడంలో భాగంగా కమీషనర్ స్వయంగా పట్టణంలోని గాంధీనగర్ వార్డు సచివాలయం పరిధిలోని పెద్ద మొత్తంలో బకాయి పడ్డ ఇంటి యజ యానులను గురువారం కలిశారు. వంద శాతం పన్నులు వసూలు చేయాలని వార్డు సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలను ఆదేశించారు. పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.


ఇంటి యజమానితో మాట్లాడుతున్న కమీషనర్ జబ్బార్‌మియా

## పత్తిచేను మేపారని రైతు ఫిర్యాదు

యాడికి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన పత్తి రైతు శ్రీపతినాయుడు తన 5 ఎకరాల పత్తిచేనును మేపారని గురువారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తాను అప్పు చేసి పత్తి పంట సాగుచేశానని, తాను లేని సమయంలో గొర్రెలకాపర్లు తన చేనును పూర్తి స్థాయిలో మేపి తనకు తీరని అన్యాయం చేశారని తనకు తగు న్యాయం చేయాలని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని లీలావతి వృద్ధాశ్రమంలో గురువారం పెద్దవడుగూరు మండ లం భీమునిపల్లి గ్రామానికి చెందిన నాగశేషారెడ్డి తన తల్లి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ప్రతి సంవత్సరం తన తల్లి వర్ధంతి రోజు తప్ప కుండా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కురాలు తెలిపారు. ఇందులో భాగంగా గురు వారం 12వ వర్ధంతిని పురస్కరిం చుకుని వృద్ధాశ్రమానికి మంచంతో పాటు పరుపులు అందచేసినట్లు నాగశేషా రెడ్డి తెలి పారు. కొప్పెర్ల లక్ష్మీదేవి 12వ వర ్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులు కోడలు హరిప్రియ, మనువళ్ల జ్ఞానేష్‌రెడ్డి, యోగి ఆదిత్యరెడ్డి పాల్గొన్నారు.


వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

## రేషన్ బియ్యం పట్టివేత

పుట్లూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని మడ్డిపల్లి క్రాస్ వద్ద గురువారం ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేస్తుండగా మడుగుపల్లి వైపు వెళుతున్న బొలె రో వాహనాన్ని తనిఖీ చేశారు. అందులో 45 బస్తాల రేషన్ బియ్యం వుండ డంతో బియ్యం స్వాధీనం చేసుకున్నారు. తాడిపత్రి పట్టణానికి చెందిన జూటూరు రామాంజినేయులు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా తాడిపత్రి, పుట్లూరు మండలాల్లోని పరిసర గ్రామాల్లో ప్రజల నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి ముదిగుబ్బ, అనంతపురంలోని హోట ళ్లకు తరలిస్తుండగా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రబీ పంట నమోదు చేసుకోండి

పుట్లూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలో రబీలో సాగుచేసిన పంటను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం పాసుపుస్తకాలు, ఆధార్‌కార్డుతో సంబంధిత గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్‌ను సంప్రదించి రబీ పంట నమోదు చేసుకోవాలన్నారు. 2022-23లో సాగుచేసిన ప్రతి ఎకరా ప్రతి పంట తప్పనిసరిగా ఈ క్రాప్ నందు నమోదు చేయాలని పుట్లూరు మండల అని ్న గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన విస్తరణ అధికారులకు తెలియచేశారు. మరింత సమాచారం కొరకు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఎఒ తెలిపారు.

## ఘనంగా శ్రీషిరిడిసాయిబాబా పల్లకిసేవ

యల్లనూరు,

డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతన ంగా నిర్మించిన శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పల్లకిసేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం బా బాకు పంచా మృతాభిషేకాలు, అర్చ నలు తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్న హారతి, కాకడా హారతి తదితర పూజలు నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తు లు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయం త్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వా హకులు భక్తులకు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు.


శ్రీషిరిడి సాయిబా బాకు పూజలు చేసిన దృశ్యం

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలం మరువ లేనిది - జెఎన్‌టియు రిజిస్ట్రార్ శశిధర్


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జెఎన్‌టియు అధికారులు

అనంతపురం సిటీ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలం మరువలేనిదని జెఎన్‌టియు రిజిస్ట్రార్ శశిధర్ కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి రిజిస్ట్రార్ శశిధర్, రెక్టార్ విజయ్ కుమార్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అమ రజీవిగా పొట్టి శ్రీరాములు చరిత్రలో నిలిచారన్నారు. ఆయన సేవలు మరువ లేనివని కొనియాడారు. పొట్టి శ్రీరాములు వ్యక్తిత్వం, పట్టుదల ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు సు మలత, కేశవరెడ్డి, వసుందర, ఈశ్వర్‌రెడ్డి, కిరణ్మయి, భువన విజయ, పద్మ సువర్ణ, సురేష్‌బాబు, శోభాబిందు, వైస్‌ప్రిన్సిపాల్ భవాని, స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి బోజిరెడ్డితోపాటు పిఆర్ఓ రామశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపి దృష్టి అంతా హిందూపురం సీటు పైనే

( మొదటి పేజీ తరువాయి ) స్థానాలు వైసిపి గెలుచుకోవాలన్నారు.

**చిల్లరచేష్టలు చేస్తే సస్పెండ్ చేస్తానని మంత్రి వార్నింగ్ :** ఎంపి గోరంట్ల మాధవ్ తన ప్రసంగంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే స్థానానికి ప్రస్తుతం ఎంఎల్‌సి ఇక్బాల్ పోటీ చేస్తారనడం వివాదానికి దారితీసింది. దీంతో వేదికపైనే వున్న లేపాక్షి మండల ఉపాధ్యక్షులు అంజ నరెడ్డి, వెంకటేష్‌రెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు కోపోద్రిక్తులై ఎంపిని బూతులు తిట్టారు. మంత్రి ప్రసంగం ప్రారంభించడానికి ముందు ఈ సంఘ టన జరిగింది. కొంతసేపు గందరగోళం నెలకొంది. దీనిపై మంత్రి స్వయంగా వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. సమస్యలు వుంటే తన వద్దకు స్వయంగా వచ్చి చెప్పాలే కానీ ఇలాంటి మీటింగ్‌ల్లో చిల్లర ఆటలు ఆడితే సస్పెండ్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. దీంతో ఐదు నిమిషాల్లో వివాదం ముగిసింది. ఎంఎల్‌సి ఇక్బాల్, ఏపి ఆగ్రోస్‌చైర్మన్ నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమ ంత్రిగా మరోమారు జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి ప్రసంగం ఆసక్తికరంగా సాగింది. హిందూపురం టిడిపి కంచుకోట కానేకాదని వైసిపిలో వున్న గ్రూపు తగాదాలే మన పార్టీ అభ్యర్థిని ఓడించి అవతలిపార్టీ అభ్యర్థిని గెలిపిస్తున్నాయన్నారు. అందరిని సమన్వయం చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రూపు తగాదాలకు అధిష్టానం కూడా కారణమని ఆవేదన వ్యక్తం చేశారు.

**క్రేన్ సాయంతో గజమాలలతో సత్కారం :**

మడకశిర నుండి హిందూపురంకు వచ్చిన మంత్రికి పూలకుంట క్రాస్ వద్ద పార్టీ నాయకులు వాల్మీకి లోకేష్, వాల్మీకి శ్రీనివాసులు, ముద్దరంగప్పలు క్రేన్ సాయంతో భారీ గజమాలతో మంత్రిని సత్కరించారు. తదుపరి ఫంక్షన్‌హాల్ వద్దకు మంత్రి చేరుకోగానే మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ రహమత్ క్రేన్ సాయంతో భారీ గజమాలను మంత్రికి వేస్తూ సన్మానించారు. ఇదిలా వుండగా మూడున్నర ఏళ్ల తరువాత అసెంబ్లీ స్థాయి సమావేశం ఇంత పెద్దఎత్తున ఏర్పాటు చేయడం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రావడంతో గ్రూపు నాయకులంతా ఒకే వేదికపైచేరుకుని మీటింగ్‌ను సక్సెస్ చేశారని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజ మ్మ, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, పరిశీలకులు రెడ్డిఈశ్వర్, చౌళూరు మధు మతిరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి లక్ష్యం నెరవేర్చే దిశగా పనిచేయండి

( మొదటి పేజీ తరువాయి ) దుష్ట చతుష్టాలు ఎన్ని పన్నాగాలు పన్నినా ముఖ్యమంత్రి జగన్ మోహ న్‌రెడ్డి తిరిగి విజయం సాధించడం సత్యమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీ ంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ సంక్షేమ పథ కాలను అందించిన ముఖ్యమంత్రిని ప్రజలు వెన్నంటి ఉండాలని ఆ యన కోరా రు. మాజీ శాసనసభ్యులు వైటి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజక వర్గం లో సమస్యలు ఉన్న మనం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభ్యర్థిని ఎవరిని ఎంపిక చేసినా వారి గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చా రు. మాజీ మంత్రి నర్సేగౌడ్ మాట్లాడుతూ.. సమస్యలు ఎన్ని ఉన్నా పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే డా క్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంకు దాదాపు 900 విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉఆన్నయని వాటిని వెంటనే మంజూరు చేసి 132 కెవి సబ్ స్టేషన్లను సైతం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, నియోజకవర్గం పరిశీలకులు అశోక్‌కు మార్, ఒక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని, రంగేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రశిక్ష ఖాళీ పోస్టుల భర్తీలో నిర్లక్ష్యం...!

( మొదటి పేజీ తరువాయి )విడుదల కావడంతో 80 దరఖాస్తులు వచ్చాయి. ఒక పోస్టుకు ఇద్దరు చొప్పున కేవలం 7 పోస్టులకు మాత్రమే 14 మంది అభ్యర్థులను ఎంపిక చేసి ఈనెల 5న ఇంటార్వ్యూలు జరగాల్సి ఉండగా...ఈ ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుందని ఉపాధ్యాయ సంఘాలు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడంతో ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేశారు. తిరిగి 6న రీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. గడువు (ఈనెల 12వ తేదీ) నాటికి 38 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల గడువు ముగిసి నాలుగు రోజులు గడుస్తున్నా నేటికి ఆ ప్రక్రియ ముందుకు వెళ్ళలేదు. టీచర్ల బదిలీల ప్రక్రియ మొత్తం అనంతపురం డీఈవో ఆధ్వర్యంలోనే జరుగుతుంది. అం దువలన ఆ ప్రక్రియను ఇన్‌చార్జ్ డీఈవో ముందుకు తీసుకెళ్ళి పూర్తి చేసి ఉంటే బాగుండేదని అభ్యర్థులు వాపోతున్నారు. మొదటి నోటిఫికేషన్ ప్రక్రి యను నిబంధనల ప్రకారంగా ముందుకు తీసుకెళ్ళివుంటే ఇప్పటికీ ఇంటా ర్వ్యూలు కూడా పూర్తి అయ్యేవని అభ్యర్థులు వాపోతున్నారు. ఇలా అధికారుల నిర్లక్ష్యం వలన ఎప్పుడో భర్తీ కావాల్సిన ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియ నేటికి పూర్తి కాకపోవడం గమనార్హం. టీచర్ల బదిలీలకు దరఖాస్తు చేసుకోవడానికి కేవలం రెండు రోజులు మాత్రమే గడువు వుంది. కానీ నేటికి ఖాళీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేయకపోవడంతో దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులు టీచర్ల బదిలీలకు దరఖాస్తులు చేసుకోవాలా? వద్దా? అన్నది తెలియక గందరగోళానికి గురవు తున్నారు. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి ఖాళీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాని వెంటనే ప్రకటించడానికి చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు. అయితే ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

## ఆయన చెప్పిందే వేదం..!

( మొదటి పేజీ తరువాయి ) స్థానికులు చెప్పుకుంటున్నారు. ఇసుక ట్రాక్టర్ల పంచాయతీల్లో ఎప్పుడూ తలమునకలవుతూ ఓ రాజకీయ పార్టీకి తొత్తుగా మారాడనే ఆరోపణలు ఇత నిపై వెల్లువెత్తుతున్నాయి.ఃతన పరిధిలోని పోలీసు స్టేషన్ సిబ్బంది రెండు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకోగా ఆ స్టేషన్ అధికారిపై ఒత్తిడి తెచ్చి ట్రాక్టర్ యజమానులతో సొమ్ము చేసుకొని ఒకటి వదిలి మరొ దానిపై కేసు నమోదయ్యేలా చూశాడని, ఈ విషయాన్ని ప్రశ్నించిన కానిస్టే బుల్‌ను మరొక స్టేషన్ కు బదిలీ చేయించాడని ఆరోపణలున్నాయి. గతంలో చోటా నాయకునిగా చెలామణి అయిన ఓ వ్యక్తి గన్‌మెన్ చొరవతో ఇక్కడ డీవో వేయించుకొని పదేళ్లుగా ఇక్కడే తిష్ట వేయడంపై పలు విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. ఃజిల్లా పోలీసు అధికారులు, ఇక్కడి సబ్ డివిజనల్ అధికారుల నమ్మకాన్ని వమ్ముచేస్తూ తాను చెప్పిందే వేదమన్నట్లు వ్యవహరి స్తున్న అతని తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోనే ఐడీ పార్టీలోనూ, ప్రత్యేక పోలీసు విభాగంలోనూ పదేళ్లుగా ఉంటూ చక్రం తిప్పు తున్న ఇతని తీరుపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడా నికి కొందరు పోలీసు సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధి కారులు చెప్పిన విధులకంటే తన వడ్డీ వ్యాపారం, చేతివాటం ప్రదర్శించడం పైనే ఇతనికి ఎక్కువ ధ్యాస ఉంటోందని స్థానికంగా చర్చించుకుంటున్నారు. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని ఏ స్టేషన్ సిబ్బందిని అడిగినా ఇతని భాగోతంపై కథలు కథలుగా చెప్పుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవు తున్నా యి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇతని వ్యవహారశైలిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జగనన్న ముద్దు.. ఎమ్మెల్యే వద్దు..

( మొదటి పేజీ తరువాయి ) పెద్ద ఎత్తున జగనన్న ముద్దు.. ఎమ్మెల్యే తిప్పేస్వామి వద్దు.. అంటూ పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. దీంతో మంత్రి అలా నినాదాలు చేయడం ద్వా రా తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి చొచ్చుకుని పోయి తర్వాత పార్టీకి నష్టం జరిగే అవకాశం మెండుగా ఉంటుందంటూనే మీ సమస్యల్ని అధినేత జగ న్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని ఆయన సభాము ఖంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నిర్ణయానికి ప్రతి ఒక్క రూ కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు. స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళి నిరంగే గౌడ్, సంగీతం నృత్య అకాడమీ డైరెక్టర్ శాలిని సుధాకర్, రాష్ట్ర కార్య దర్శులు గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రంగే గౌడ్, బేకరీ నాగరాజు, అమరాపురం సర్పంచు వాగేష్, గుడిబండ సర్పంచు కరు ణాకర్‌గౌడ్, మాజీ సర్పంచు శ్రీరాములు, ఎంపిపి భర్తలు విజయరంగే గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హావళిగిలో కిరాణి వ్యాపారి ఇంట్లో భారీ చోరి..!

( మొదటి పేజీ తరువాయి )అపహరించుకొని వెళ్లినట్లు సమాచారం. దైవ దర్శనం నిమిత్తం ఇంటి యజమానితోపాటు కుటుంబ సభ్యులందరూ ఈనెల 10 తేదీన తిరుపతికి వెళ్లి గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి రాగా చోరి జరి గినట్లు నిర్ధారించి పోలీసులకు సమాచారం అందిం చారు. దొంగలు ఇంటి పైక ప్పు నుండి లోపలికి వచ్చి అక్కడ ఉన్న తాళాలు తీసుకొని బీరువాను తెరిచి అందులోవున్న తాళాలతో పాతకాలపు లాకర్‌కు తెరిచి ఆభరణాలు, నగదును చాకచక్యంగా ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఎపు డూ లాకర్ నగలను భద్ర పర్చే కుటుంబం శుభకార్యం నిమిత్తం నగలను ఇంట్లో పెట్టుకున్నట్లు తెలి సింది. గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, ఉరవకొండ రూరల్ సీఐ బి.శే ఖర్, పాల్తూరు ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బంది తోపాటు హావళిగికు చేరుకొని చోరి జరిగిన ఇంటిని సందర్శించి ఇంటి యజమాని అప్పయ్యశెట్టితో ఆరా తీశారు. డాగ్ స్క్వాడ్ ఇంట్లో ఆధారాలు సేకరించింది. కాగా నగలు, నగదు అపహ రణపై ఇంటి యజమాని పిర్యాదు తర్వాతే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# రెండవ రోజు జనసేన శ్రమదానం

## - శిథిలమైన రహదారులకు మరమ్మతులు - అభినందనలు తెలిపిన స్థానిక ప్రజలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో అనంతపురం జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రమదానం ద్వారా గుంతలు పడ్డ రహదారులమరమ్మత్తు కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. రెండవ రోజు గురువారం అనంత అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ఎస్‌బిఐ కాలనీ పార్కు, జెఎన్‌టియు కాలేజీ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో శిథిలమైన రహదారులకు జనసేన నాయకులు కంకర పొడి సిమెంట్ వేసి గోతులను పూడ్చి చదును చేశారు. సంవత్సరాల తరబడి గుంతలు పడ్డ రోడ్లపై ప్రయాణం చేయలేక ఇబ్బంది పడ్డామని, ఫోన్ చేసిన 24 గంటల్లో జనసేన నాయకులు స్పందించి రహదారులు బాగు చేయడం పట్ల స్థానికులు శ్రీనివాసులు జెఎన్‌టియు విద్యార్థులు తదితరులు జనసేన పార్టీకి, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్బన్ ఇన్‌చార్జ్ టిసి వరుణ్‌కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్రలు మాట్లాడుతూ.. నగర ప్రజలకు ఏ సమస్య వచ్చినా జనసేనపార్టీ ముందుండి పోరాడుతుందన్నారు. అర్బన్ ఇన్‌చార్జ్ టిసి వరుణ్ నాయకత్వంలో శ్రమదానం కార్యక్రమాన్ని మరింత విస్తృతస్థాయిలో నిర్వహించి కళ్లుండి కూడా చూడలేని ఈ వైసిపి ప్రభుత్వానికి గుణ పాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, నగర కార్యదర్శిలు మురళీ, నెట్టిగంటి హరీష్, పవన్, నాయకులు పవనిజం రాజు, చరణ్, వడ్డే వెంకటేష్, తోట మోహణ్, మల్లి, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.




రోడ్డుకు మరమ్మత్తులు చేస్తున్న జనసేన నాయకులు

# నేడు అనంతలో రాష్ట్రస్థాయి వ్యవసాయ కళాశాల స్పోర్ట్స్ మీట్

## - రాష్ట్రస్థాయి నుంచి పలు జట్ల రాక - ఎన్‌జి రంగ విశ్వవిద్యాలయం విసి రాక

అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

ఆచార్య ఎన్‌జి రంగ విశ్వవిద్యాలయం 2022-23 సంవత్సరం అంతర్భాగ, అనుబంధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అంతర కళాశాలల స్థాయి క్రీడలు, ఆటలు, సాంస్కృతిక, సాహిత్య విభాగాలలో పోటీలను రెండు దశల్లో నిర్వహించారు. అందులో భాగంగా రెండవ దశ పోటీలు ఈ నెల 16వ తేది నుంచి 18వ తేది వరకు శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, అనంతపురంలో జరగనున్నట్లు ఆచార్యఎన్.జి.రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల డీన్ డా.పి.సాంబశివరావు నేడు జరిగిన పత్రికా సమావేశంలో తెలిపారు. విద్యార్థుల విభాగంలో టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, క్యారంస్, చెస్, షటిల్, బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించబడుతాయి అన్నారు. శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాలతోపాటు వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన 16కళాశాలల నుంచి 436 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. ప్రారంభోత్సవ సభ 16వ తేదిన ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని, ఈ సభకు ముఖ్య అతిథిగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొంటున్నారని, గౌరవ అతిథిగా డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా.ఏ.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, విద్యార్థి వ్యవహారాల డీన్ డా.పి. సాంబశివరావు సబకు అధ్యక్షత వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో భాగంగా కళాశాల అసోషియేట్ డీన్ డా.బి.రవీంద్రనాథ్‌రెడ్డి, యూని వర్సిటీ హెడ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డా.ఆర్.రవికాంత్‌రెడ్డి, సహాయ ఆచా ర్యుల డా.జి.గోవర్దన్, డా.నాగేశ్వరి, డా.దీప, కుమారి హేమ శ్రీలత పాల్గొన్నారు.



వ్యవసాయ కళాశాల

# అపరిశుభ్రత ప్రాంతాలను ఆహ్లాదకరంగా మారుద్దాం

## - నగర మేయర్ మహ్మద్ వసీం పిలుపు

అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

నగరంలో అపరిశుభ్రత ప్రాంతాలను ఆహ్లాదకరంగా మారుద్దామని నగర మేయర్ వసీం పిలుపునిచ్చారు. నగరంలోని 10వ డివిజన్ పరిధిలోని కనక దాసు విగ్రహం సమీపంలో గతంలో ఎన్నో ఏళ్లుగా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని స్థానిక కార్పోరేటర్ లక్ష్మిదేవి శుభ్రం చేయించారు. ఆ ప్రాంతంలో గురువారం మేయర్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతో కలిసి మొక్కలు నాటి ప్రజల సౌకర్యం కోసం బెంచీ లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. ప్రజలు సంచరించే ప్రాంతంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాం తాన్ని వ్యక్తిగత శ్రద్ధతో కార్పోరేటర్లు శుభ్రం చేయించి ఆ ప్రాంతాల్లో ఆహ్లాదం కలిగించేలా మొక్కలు నాటడమే కాకుండా ప్రజలు కూర్చునేలా బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బాబా ఫకృద్దీన్, కమల్ భూషణ్‌లతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



: మొక్కలను నాటుతున్న దృశ్యం

# కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారమన్ దేశ ప్రజలకు పార్లమెంట్ వేదికగా క్షమాపణ చెప్పాలి - ఎస్.గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

దేశ అధికార భాష హిందీని కమ్‌జోర్ హిందీగా సంబోధించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారమన్ దేశ ప్రజలకు పార్లమెంట్ వేదికగా క్షమాపణ చెప్పాలని హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి షేక్ గైబువల్లి ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. హిందీ భాషేతర రాష్ట్రాల నుంచి ఎంపిక కాబడిన పార్లమెంట్ సభ్యులు, హిందీ మాట్లాడే ప్రయత్నాన్ని చేయడాన్ని స్వాగతించాలి కానీ అవహేళన చేయకడదని అలా కాకుండా హిందీ భాష స్పష్టంగా మాట్లాడే వారికే అన్ని రాజకీయ పార్టీ ఎంపి సీటు ఇవ్వాలని అదే విధంగా ఎంపిగా పోటీ చేయాలంటే హిందీ భాషపై సంపూర్ణ పరిజ్ఞానం ఉండాలని పార్లమెంట్ ఉభయ సభలలో ప్రత్యేక చట్టం చేయాలని తెలిపారు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి జాతిని ఏకం చేసి స్వాతంత్ర్యం సాధింపజేసిన హిందీ భాషను చులకన చేయడం అత్యంత బాధాకరమని, మన జాతిపిత మహాత్మాగాంధీ ప్రతి భారతీయుని నోట హిందీ పలికించాలని ఆశపడేవారని ఆయన గుర్తు చేశారు.

# స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య అబాకస్ జోన్ లెవెల్ స్క్రీనింగ్‌టెస్ట్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్యలో జోన్ లెవెల్ అబాకస్ స్క్రీనింగ్ టెస్ట్‌ను ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారం భించారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు జూనియర్‌సబ్ జూనియర్ సీనియర్ తరగతులుగా విభజించి పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు విద్యార్థులు అందరూ ఉత్సాహంగా హాజరయ్యారు. విద్యార్థి సమయపాలనకు, మేధస్సుకు సంబంధించి పది నిమిషాల వ్యవధి లో 100 మందికి సమాధానాలు రాయాల్సి ఉంటుంది. అయినా విద్యార్థులు ఎంతో ఇష్టంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పరీక్షలో నెగ్గిన వారు సెకండ్ లెవెల్‌లో పాల్గొన వచ్చు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, జోనల్ కోఆర్డినేటర్ పూజ, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీరజ, భారతి ఏఓ గోపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



అబకస్ జోన్ లెవెల్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తున్న దృశ్యం

# నగరంలో చెత్త పన్నులు రద్దు చేయాలి : సిపిఎం

అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో డ్వాక్రా గ్రూపు సంఘాల చేత చెత్తపన్ను వసూళ్లకు అనుకూలంగా తీర్మాణాలు చేయించడం దుర్మార్గమని సిపిఎం పార్టీ విమర్శించింది. చెత్తపన్నును రద్దు చేయాలని ఈ రోజు మున్సిపల్ కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రభుత్వం రోజురోజుకు ప్రజలపై భారాలను మోపుతూ ప్రజల ఆర్థిక స్థితిని దిగజార్చుతున్నదని విమర్శించారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలోలేని విధంగా ఆంధ్రప్రదేశ్ చెత్త పన్నును విధిస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శిం చారు. నిరసన చేస్తున్న వారితో కమిషనర్ మాట్లాడుతూ.. చెత్తపై పన్ను వేయడం లేదని, కేవలం సర్వీస్ చార్జీలని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇది సుప్రీం కోర్టు నుంచి వచ్చిన ఆర్డర్ అని కావున మేము చెత్త మీద చార్జీ వసూలు చేస్తామని తెలిపారు. దీనికి సీపీఎం పార్టీ నాయకులు వ్యతిరేకిస్తూ పన్ను వసూలు చేస్తే సీపీఎం పార్టీ ఎక్కడికక్కడ వ్యతిరేకిస్తామని జరగబోయే ఆందోళనలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు ప్రకాష్, వలి, వెంకటేష్, ప్రసాద్, రాజు, రజక సంఘం నాయకులు నాగభూషణం, రామాంజి, ఆటో యూనియన్ నాయకులు నిజాం, శివ, నాగరాజు, వన్నూరప్ప, ఇస్మాయిల్, బేబి సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

# మెడికోలు శవ ప్రమాణాలు పాటించాలి

## - ప్రిన్సిపాల్ ఆచార్య డా.మైరెడ్డి నీరజ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

.ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురంలో అనాటమీ డిపార్ట్‌మెంట్‌లో మొదటి సంవత్సరం మెడికోలు శవ ప్రమాణము కార్యక్రమాన్ని ప్రధాన విభాగాధిపతి డాక్టర్ జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ నీరజ మాట్లాడుతూ.. మానవ అంతర్నిర్మాణ శాస్త్రము చదివే మెడికోలు కచ్చితంగా శ ప్రమాణాలు పాటించాలని, చనిపోయిన వ్యక్తి తన శరీరాన్ని దానం చేయ డం వలన మనసు వైద్య విద్యను మనిషి అంత నిర్మాణ శాస్త్రాన్ని అద్భు తంగా తెలుసుకోగలుగుతున్నామని, అందునే వారిపట్ల గౌరవ మర్యాదలు పాటించాలని, వారి పాదాల వద్ద పుష్పాలను ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అనాటమీ అధ్యాపకులు, ప్రధాన విభాగాధిపతి డాక్టర్ జయ మ్మ, అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్‌వాణిశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భాను మతి, ట్యూటర్స్ పునర్జీవన్‌కుమార్, భాను, షహజీ 2022 బ్యాచ్ మెడికోలు పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న మెడికోలు

# అమరజీవికి నివాళులు అర్పించిన పోలీసులు

అనంతపురం క్రైం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరా ములు, మన దేశ మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీ రప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో పొటి శ్రీరా ములు, సర్దార్‌వల్ల భాయ్ పటేల్‌ల చిత్రప టాలకు అదనపు ఎస్పీ నాగేంద్రుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సేవలను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శ ప్రాయుడని, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడైనారని గుర్తు చేశారు. ఆయన త్యాగం ఎప్పటికీ తెలుగు ప్రజలు మరవరాదని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా స్వాతంత్ర్యానంతరం దేశంలో ఉన్న అన్ని రాజరిక సంస్థలను విలీనం చేసి జాతీయ సమైక్యతను చాటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిఐ నరసానాయుడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్ పాల్గొన్నారు.



అమరజీవి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పోలీసులు

# ఎన్ఎస్ఎస్ రిపబ్లిక్ డే పెరేడ్‌క్యాంకుకు ఎంపికైన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

.ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 విభాగం రెండవ సంవత్సరం బిఎస్సీ (బయోటెక్నాలజీ,బోటని, కెమిస్ట్రీ చదువుతున్న జి.గౌతమ్, దీపక్‌రెడ్డి ఢిల్లీలో నెల రోజుల పాటు జరగబోయే ఎన్ఎస్ఎస్ రిపబ్లిక్‌డే పెరేడ్ క్యాంప్‌కు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏసి ఆర్ దివా కర్‌రెడ్డి తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 పిఓయం విష్ణు ప్రియ గౌతమ్ యొక్క క్రమశిక్షణ, మార్చ్‌ఫాస్ట్‌లో ఉత్తమ ప్రదర్శన, చిత్తశుద్ధి, పిఆర్‌డి క్యాంపులో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఢిల్లీలో నెల రోజు లపాటు జరగబోయే రిపబ్లిక్‌డే పెరేడ్‌కు ఎంపిక అయ్యాడని హర్షం వ్య క్తం చేశారు. బోటని విభాగాధిపతి డా.ఇ.శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ అడ్వైసరి కమిటీ సభ్యులైన వైస్‌ప్రిన్సిపాల్ శశాంక్‌మౌళి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ అచ్యుతా నంద, డాక్టర్ శమాభారతి, ఎన్ఎస్ఎస్ పిఓ సోమశేఖర్; బోటని అధ్యాపకులు అమృతలక్ష్మి, అక్బర్ బాషా, రఘురాములు, మనోహరరెడ్డి, కెమిస్ట్రీ అధ్య పకులు కిరణ్‌కుమార్, కళాశాలకు గౌతమ్ గర్వకారణమని అభినందించారు.



విద్యార్థులను భినందిస్తున్న దృశ్యం

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన నిస్వార్థ అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా టిడిపి అనం తపురం అర్బన్ నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఘన నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో నగర టిడిపి మహిళా అధ్యక్షురాలు విజ యశ్రీరె డ్డి,రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ రాష్ట్ర డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్ నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్; జిల్లా ఉపా ధ్యక్షులు నాగరాజు, జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, రాష్ట్ర నాయకులు శివబాల కూచి హరి, ముక్తియా ర్ చంటీ, వెంకట నారాయణ మారెప్ప చాపట్ల కేశవ శ్రీనివాసచౌదరి, బోయ రాము, వసుంధర దేవి పద్మవతమ్మ తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

# ఉద్యోగాల నియామకం విషయంలో మోసగాళ్ల, దళారుల మాటలు నిమ్మ మోసపోకండి - జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం న్యాయ శాఖ, పోలీసు శాఖలలో భారీ ఎత్తున ఉద్యోగ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తోంది. ఆసక్తిగల అభ్యర్థులు ఈ ప్రక్రియలో పోటీకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో నిరుద్యోగాలను నిలువునా ముంచేందుకు దళారులు, మోసగాళ్లు సిద్ధంగా ఉన్నారని విషయాన్ని గుర్తించాలి. మాకు ఉన్నతాధికారులు, కీలక నాయకులు బాగా తెలుసు అని, పరిచయాలు ఉన్నాయంటూ నమ్మబలుకుతూ డబ్బులు గుంజుకుని మోసా లకు పాల్పడే అవకాశముంది.

ఇలాంటి మోసగాళ్లు, దళారులను నమ్మకండి. ఏ ప్రభుత్వ ఉద్యోగమైనా, రిక్రూట్‌మెంట్ అయినా పారదర్శకంగా నిర్వహి స్తారని గుర్తించాలి. ఎక్కడా అక్రమాలకు తావు లేకుండా పటిష్టంగా, సమర్ధ వంతంగా నిర్వహిస్తారు. మోసగాళ్లు, దళారుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మోసాల భారిన పడవద్దని జిల్లాఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో ఎవరైనా ఇలా మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్పీ హెచ్చరించారు. దళారులు/మోసగాళ్లు ఎవరైనా సంప్రదిస్తే డయల్- 100కు గానీ లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన లేదా సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.

# 9వ ప్రదేశాలలో అన్నదాన కార్యక్రమం




అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు దేశం సీనియర్ నాయకుడు మదమంచి శ్రీనివాసులు తండ్రి స్వర్గీయ మదమంచి వెంకన్న 18వ వర్ధంతిని పురస్కరించుకుని స్థాయి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో, అమ్మఒడి, బెరక, రాకేష్, వృద్ధాశ్రమంలో, అశోక్‌నగర్‌లోని హరిహర దేవాలయంలో, రాచనపల్లి వద్ద గల లెప్రసీ కాలనీలో వివిధ పిండి వంటలతో దాదాపు 1200 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మదమంచి శ్రీనివాసులు మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలుగా తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని జన్మ నిచ్చిన తల్లిదండ్రులను ఈ విధంగా స్మరించుకుంటూ ఎంతో మంది పేద వారికి ఆకలి తీర్చడం తనకు ఎంతో సంతృప్తి కలిగిస్తుందని ఆయన అన్నారు. నేటి సమాజంలో డబ్బు మీద వ్యామోహంతో ఎంతో మంది పిల్లలు తమ తల్లి దండ్రులను నిర్లక్ష్యానికి గురిచేస్తూ ఆశ్రమలలో చేర్పిస్తున్నారని పిల్లల యొక్క అభ్యున్నతికి ఎంతో కృషి చేసినటు వంటి తల్లి వదిలివేయడం అమానుషం అని తన వంతుగా ఎంతో మందికి స్ఫూర్తి కలిగించాలని తమ తల్లిదండ్రుల పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. సాయిట్రస్టు అధ్యక్షులు విజయ సాయికుమార్ మాట్లాడుతూ.. బ్రతికి ఉన్నా తల్లి తండ్రులనే మరచి పోతున్న ఈ రోజులలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గత 10 సంవత్సరాలుగా ఎంతో మందికి ఆకలి తీరుస్తూ మదమంచి శ్రీనివాసులు నేటి యువతకు ఆదర్శం అని ఈ రోజు తమ సంస్థ ద్వారా దాదాపు 1200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్టం ధనుంజయ, గుత్త భానుచందర్, సాయిట్రస్టు సభ్యులు నారాయణ, శ్రీకాంత్, రాఘవేంద్ర, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీవాణి కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

ఎంబిఎ, ఎంసిఏ, ఎమ్మెస్సీ విద్యార్థులకు గత మూడు రోజు లుగా సీనియర్ విద్యార్థులతో జూనియర్ విద్యార్థులకు పరస్పర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యా పకుడు యస్ సాయిరాం అధ్య క్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ బి.భాస్కర్‌రెడ్డి, కెహెచ్ వనజమ్మ, వైవి నాగరాణి హాజరయ్యారు. బి.భాస్క ర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంతో ఎదుర్కొంటూ ఎదగాలని, భయపడితే చిన్న చిన్న విషయాలు కూడా మనల్ని వెంటాడి తరుముతాయని పేర్కొన్నారు. అలాంటి భయాలను పోగొట్టటానికే సీనియర్ విద్యార్థులతో పరస్పర అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడంజ రిగిందన్నారు. సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ.. శ్రద్ధతో అధ్యాపకులు చెప్పినది అనుసరిస్తే మంచి ఫలితాలు వస్తాయని, డిగ్రీ చదివినంత సులభంగా పిజి కోర్సులు ఉండవని, ఈ రెండేళ్ళ కష్టపడితే మంచి భవిష్యత్తు తప్పక ఉంటుందని, ఇక్కడ అధ్యాపకుల నుంచి మంచి ప్రోత్సాహం లభిస్తుం దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది

బుక్కరాయసముద్రం, డిశం బర్ 15 ప్రభాతవార్త

పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన దని రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారని గ్రంధాలయ అదికారి విజయ భాస్కర్ అన్నారు.గురువారం బుక్క రాయ సముద్రం మండల కేంద్రంలో గురువారం గ్రంధాలయంలో పొటి శ్రీరాములు వర్ధంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతు భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు 1952 అక్టోబర్ 19వ తేది ఆమరణ నిరాహారదీక్ష 56రోజులు చేపట్టి డిశంబర్ 15న తుదిశ్వాస విడిచిన మహానీయులు.ఆయన పోరాట వలన డిశంబర్ 19న ఆంధ్రరాష్ట్రం ప్రకటిం చారు. అంతేకాకుండ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నా ఉద్యమ కారుడని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయశాఖ అదికారి విజయభాస్కర్, గ్రామస్తులు మనేరి నారాయణస్వామి,యల్లప్ప, నారాయణ స్వామి, శ్రీనివాసులు తదితిరులు పాల్గొన్నారు.



పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రజలు

# రిజర్వేషన్ వర్గాల లెక్చరర్లకు న్యాయం చేయండి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం పాలిటెక్నిక్ కాలేజ్‌లో పనిచేస్తున్న రిజర్వేషన్ వర్గాల లెక్చరర్లకు న్యాయం చేయండి అని ఎస్సీ ఎస్టీ విజిలె న్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో అనంత పురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో అన్ని కాలేజీల్లో డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, జీవో నెంబర్ ఎంఎస్ 10 ప్రకారం లెక్చరర్స్ ఆప్షన్స్‌ను పరిగణలోకి తీసుకుని, ఏపిసిటిఈ ప్రకారం 2016 పే స్కేల్ ఫిక్సేషన్ చేసి, జీతాలు ఇచ్చారు. కాబట్టి మీరు కూడా అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో పనిచేస్తున్న, రిజర్వేషన్ వర్గాల లెక్చరర్లకు పై గైడ్ లైన్స్ పాటించి న్యాయం చేయానలి కోరడమైంది. ప్రిన్సిపాల్ వెంటనే స్పందించి కచ్చితంగా న్యాయం చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డా.చిన్నోళ్ల తిరుపాలు, ఎస్సీ, ఎస్టీ ఫోరం జిల్లా అధ్యక్షులు నెరమెట్ల ఎల్లన్న, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు, కుళ్లాయప్ప అధ్యక్షులు లింగమయ్య, ఎమ్మార్పిఎస్ కోకన్వీనర్లు బండారు కదిరప్ప, మెచ్చిరి జయప్రకాష్, వెంకటాపురం చంద్ర మరూర్ నరేష్, ఎస్సీ ఎస్టీ ఫోరం మరూర్ వంశీకృష్ణ, ఎమ్మార్పిఎస్ నాయకులు నార్పల లక్ష్మినారాయణ, రామాంజినేయులు, కొత్తపల్లి శ్రీరాములు, నరసింహులు, మరూర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# టీచర్ల బదిలీలను పారదర్శకంగా నిర్వహించడానికి సహకరించండి

## - ఉపాధ్యాయ సంఘాలనుకోరిన ఆర్జెడి, ఇన్‌చార్జ్ డిఈఓ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

టీచర్ల బదిలీలను పారద్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని ఆర్జెడి, ఇన్‌చార్జ్ డీఈఓ యం.వెంకట కృష్ణారెడ్డి ఉపాధ్యాయ సంఘాల నాయకులను కోరారు. గురువారం అనంత పురం సైన్స్ సెంటర్‌లో సాయంత్రం బదిలీలకు సంబంధించి అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంఘాల నాయకుల సందేహాలను అడిగి తెలుసుకున్నారు. సందేహాలు నివృత్తి కసం గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, పిఎస్‌హెచ్ఎం నుంచి ఇంగ్లీష్, గణితం టీచర్లుగా కన్వర్షన్ పొందిన వారిని సీనియారిటీ జాబితాలో పైన చూపించకూడదని, పోస్టులు తక్కువగా ఉన్న టీచర్లు ఇతర సబ్జెక్టులకు కన్వర్షన్ అయిన వారిని బదిలీ చేయకుండా అక్కడే ఉంచాలని తదితర సమస్యలను ఇన్‌చార్జ్ డిఇఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ డిఇఓ మాట్లాడుతూ.. జీవో ప్రకారంగా టీచర్ల బదిలీలను నిర్వహిస్తామన్నారు. బదిలీలకు సంబంధించి టీచర్ల సందేహాలను నివృత్తి చేసుకోవడానికి గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయ చంద్ర, ఏపిఓ నాగరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్జెడి, ఇన్‌చార్జ్ డీఈఓ యం.వెంకట కృష్ణారెడ్డి

# ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు ఎప్పుడు

## - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కొరకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారని, ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చక్రాయపేట గ్రామ పంచా యితీ పరిధిలో పోతురాజు కాలువ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి తెలుగు దేశం పార్టీ అనం తపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ద్విసభ్యకమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యావసర సరుకులు ఆకా శాన్ని అంటాయని రాష్ట్ర ప్రభుత్వం ధరలను అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇంటింటికీ వెళ్తున్న టీడీపీ నేతలకు ప్రజలు బ్రహ్మరథం పట్టి ఆహ్వానిస్తు న్నారన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్య మంత్రిని చేయడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు కాలువ గ్రామ నాయ కులు లక్ష్మినారాయణ, బాలముని, శ్రీరాములు, శంకరయ్య, దాసరి గంగాధర్, ఎం.ఆదినారాయణ, మహ్మద్‌గౌస్, బెస్త నారాయణ స్వామి, ముంతా నారాయణస్వామి, బండి పరుశురామ్, మొండెం శివయాదవ్, బెస్త అమర్‌నాథ్, దండు ప్రకాష్, రంగ స్వామి, మసూద్‌వలి, రాజా బాబు, గడ్డం నారాయణ, జడేజా, బెస్త శంకర, వడ్డే ఆంజినేయులు, పవన్, అక్బర్, దైవయత్నం, నాగేంద్ర, నల్లప్ప, రవి, శ్రీరాములు, బాబావలి, రంగ స్వామి, అలంకరావుపేట రంగారెడ్డి, రాచేపల్లి వెంకటరమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న టిడిపి నేతలు

# ఆర్టిసి స్థలంనిర్ధారణ కొరకు కొలతలు

## - ఆర్టిసి డిఎం కెఎన్.మూర్తి



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్టిసి అధికారులు



కొలతలు వేస్తున్న అధికారులు

శింగనమల, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల ఆర్టిసి బస్టాండ్ స్థలం నిర్ధారణ కొరకు కొలతలు వేస్తున్నట్లు ఆర్టిసి డిఎం కెఎన్.మూర్తి పేర్కొన్నారు. గురువారం ఆయన తన సిబ్బందితో మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు శింగనమల ఎస్ఐ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో దగ్గరుండి కొలతలు తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టిసికి చెందిన స్థలం ఎవరైనా కబ్జా చేసి ఉంటే గుర్తించి నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గోవిందరాజులు, గ్రామ సర్వేయర్ పవన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతి రైతులు ఛలో డిల్లీకి మద్దతు

శింగనమల, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఏపి రైతు సంఘం రాష్ట్ర సమి తి సమావేశం విజయవాడలోని సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట మ య్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రైతు సంఘం జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్యలు హాజరై జా తీయ రైతు అంశాలపై ప్రసంగించారు. అమరావతి రాజధానిగా ఉండాలని, అమరావతి రైతులు ఛలో ఢిల్లీకి బయల్దేరిన సందర్భంగా వారికి విజయవాడ రైల్వే స్టేషన్‌లో మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘ ంప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.మల్లికార్జున, రాష్ట్ర సమితి సభ్యులు డి.చిన్నప్ప యాదవ్, వన్నారెడ్డి, మహాదేవ, అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న చిన్నప్ప యాదవ్

# యువతకు అండగా నిలిచిన బిజెపి నేతలు

## - ఆటో, స్కూటర్ పంపిణీ

అనంతపురం సిటీ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఇద్దరు యువకులకు ఆటో, స్కూటర్‌ను బిజెపి నేతలు గురువారం పంపిణీ చేశారు. నగరంలోని అశోక్ నగర్‌కు చెందిన ఒక యువకునికి ఆటో, మరో యువకునికి స్కూటర్‌ను బిజెపి ఐటి వింగ్ జిల్లా ఇన్‌చార్జ్ గౌతమ్ సమకూర్చగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కనంపల్లి చిరంజీవిరెడ్డి చేతులు మీదుగా అందించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మెడికల్ విభాగం రాష్ట్ర కో కన్వీనర్ ఆ.శ్రీధర్ చౌద రి, లలిత్, రాజా, శాంతకుమార్, దిలీప్, ఇలియాజ్, రామ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



యువకుడికి ఆటోను అందిస్తున్న బిజెపి నేతలు